తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 10
ఆదివారం
22 ఫిబ్రవరి 2026





# సమాజానికి తిరిగి ఇవ్వాలి

## అమెరికా శాస్త్రవేత మన్నే ఉపేందర్

**పాపన్నపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ తమ వంతుగా సమాజానికి తిరిగి సహాయం చేయాలని అమెరికా శాస్త్రవేత్త మన్నే ఉపేందర్ వ్యాఖ్యానించారు. శనివారం మండల కేంద్రం పాపన్నపేట లోని సిపిఎస్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు,తల్లి తండ్రులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల అభివృద్ధి కీ ఆర్థిక సహకారం అందిస్తాన న్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలన్నారు. అంతక ముందు పాపన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైన్స్,క్యాన్సర్ వ్యాధి దశల గూర్చి వివరించారు.

# విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలి

## ఘనంగా కిడ్జీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల కిడ్జీ ప్రీ స్కూల్ నాలుగోవ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైస్ చైర్మన్ షఫీఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, నాయకులు గండూరి కృపాకర్, ఫారుక్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.చిన్నారులను వారికి ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ గుండా ఉజ్వల్ మాట్లాడుతూ ప్రత్యేకంగా చిన్నారుల కోసం తమ పాఠశాలలో ప్లే వే మెథడ్ లో బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేడుకలలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి.చిన్నారులు ప్రత్యేక వేషధారణలతో అలరించారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ ప్రదీప్, స్కూల్ ప్రిన్సిపాల్ నిత్య, ఇన్చార్జ్ స్వప్న, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పులిజాడలు గుర్తించలేకపోతున్న అధికారులు



**మల్దకల్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతువానిపల్లి గ్రామ శివారులో చిరుత పులి సంచరించి రెండు ఆవు దూడలను చంపి తినేసింది. ఫారెస్ట్ అధికారులు రెండు రోజులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సందర్శించి చిరుత పులి జాడలను గుర్తించలేక పోతున్నారు. శుక్రవారం రాత్రి చిరుత పులి రోడ్డు దాటుతుండగా గ్రామస్తులు వీడియోలు ఫోటోలను బంధించి తీశారు.చిన్న తాండ గ్రామస్తులు భయాందోళనతో గురవుతూ ఉంటున్నారు. శనివారం ఫారెస్ట్ జిల్లా అధికారులు గుట్టలో ప్రాంతాల్లో వెళ్లి పరిశీలించి వెళ్లిపోయారు.అధికారులు సీరియస్ గా తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# కళాశాలలో అసలేం జరుగుతోంది..?

## అర్ధరాత్రి ఘటనపై మౌనం ఎందుకు..? • యాజమాన్య నిర్లక్ష్యం.. విద్యార్థుల పాలిట శాపం



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం శివారు ప్రాంతంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో అర్ధరాత్రి వేళ చోటుచేసుకున్న విద్యార్థుల ఘర్షణ ఒక సాధారణ సంఘటనగా కొట్టిపారేయదగినది కాదు. ఇది విద్యార్థుల భద్రతపై కళాశాల యాజమాన్యం చూపుతున్న తీవ్రమైన నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో ప్రతి తల్లిదండ్రి గుండెల్లో వణుకు పుట్టిస్తోంది. ముష్టిఘాతాలతోనే ఈ ఘటన ఆగిపోవడం యాదృచ్ఛిక అదృష్టం మాత్రమే. అదే సమయంలో ప్రాణనష్టం జరిగి ఉంటే బాధ్యత ఎవరిది?. ఈ ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు.

**మద్యం మత్తులో విద్యార్థుల..?**

వసతి గృహంలో రాత్రివేళ విద్యార్థులు ఘర్షణకు దిగడం మాత్రమే కాకుండా, మద్యం సేవించినట్టు ఆరోపణలు వినిపించడం మరింత ఆందోళనకరం. ఇది నిజమైతే, వసతి గృహం విద్యార్థులకు రక్షణ వలయం కాకుండా ప్రమాద కేంద్రమే అన్న చేదు నిజం బయటపడుతోంది. అంతేకాదు, ఘర్షణ జరుగుతున్న సమయంలో రాత్రి విధుల్లో ఉండాల్సిన వార్డెన్ ఎక్కడ?. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది యాజమాన్యమే.

**ఫీజులపై శ్రద్ధ.. భద్రతపై నిర్లక్ష్యం..**

విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడంలో చూపే అపారమైన శ్రద్ధ, విద్యార్థులకు భద్రత కల్పించడంలో కళాశాల యాజమాన్యం ఇందుకు శ్రద్ధ వహించడం లేదో అధికారులు తేల్చాల్సి ఉంది. “మా పిల్లలు హాస్టల్లో భద్రంగా ఉన్నారు” అన్న తల్లిదండ్రుల నమ్మకాన్ని ఈ ఘటన చిన్నాభిన్నం చేసింది. ఇది కేవలం ఒక కళాశాల వైఫల్యం కాదు.. కళాశాల యాజమాన్యం మొత్తం పర్యవేక్షణ లోప భూయిష్టమనేది ఈ ఘటన తెలియజేస్తుంది.

**అధికారుల మౌనం ఎందుకు..?**

కళాశాల యాజమాన్యానికి ఉన్న ఆర్థిక, రాజకీయ అండదండల వల్లే చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనకాడుతున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. విద్యార్థుల ప్రాణాల కంటే గుర్తింపు, లాభాలే ముఖ్యమా? కళాశాల యాజమాన్యానికి అని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం జిల్లా విద్యార్థుల దౌర్భాగ్యానికి కారణమని వారు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకోవాలని, కళాశాలపై కఠిన విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. కళాశాలలో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు ఉల్లంఘిస్తే గుర్తింపు రద్దు చేయాలని, అవసరమైతే కళాశాలను మూసివేయాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ పాలన కక్ష సాధింపు పాలన

## రేవంత్ రెడ్డికి చుట్టంగా మారిన ఖాకీలు

## మెదక్ బీఆర్ఎస్ కార్యకర్తలను

## పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**

మున్సిపల్ ఎన్నికల్లో నైతికంగా గెలవలేక కాంగ్రెస్ అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ నాయకుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని అన్నారు ఎస్సీలపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం విడ్డూరమని అన్నారు టిఆర్ఎస్ నాయకులను సంగారెడ్డి కంది జైల్లో శనివారం మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ అక్రమంగా కేసులు పెట్టిన 13 మంది బీఆర్ఎస్ కార్యకర్తలను కంది సెంట్రల్ జైలులో పరామర్శించామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. అక్రమ కేసులు పెట్టి ఎన్నికల్లో అక్రమంగా గెలవాలనే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిందని ఆయన ఆరోపించారు. మెదక్‌లో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పార్టీ ఒక వార్డు ఎక్కువగా గెలిచిందని గుర్తుచేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మెదక్‌లో ఒక వార్డుకు నాలుగు కార్ల కన్వాయ్‌తో ఎమ్మెల్యే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ముస్లిం మహిళలపై దాడి జరిగితే స్పందించిన వారిపై కేసులు పెట్టడం సరైనదా అని అన్నారు.పోలీసులు దగ్గర ఉండగానే అర్ధరాత్రి డబ్బుల పంపిణీ జరిగిందని ఆరోపిస్తూ, కేసులు పెట్టాల్సింది కాంగ్రెస్ నేతలపై, సంబంధిత



ఎమ్మెల్యేపై కాదా అని ప్రశ్నించారు.ఎస్సీ నాయకులపై ఎస్సీ/ఎస్టీ కేసులు నమోదు చేయడం దురుద్దేశపూరిత చర్య అని అన్నారు. పోలీసులు ఇష్టారాజ్యంగా అరెస్టులు చేస్తే రేపు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి కన్వాయ్‌తో వచ్చిన ఎమ్మెల్యేపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కారు కార్యకర్తపై నుంచి వెళ్లిందని ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని, దరఖాస్తులు కూడా స్వీకరించడం లేదని అన్నారు. జిల్లా ఎస్పీతో మాట్లాడిన ఆధారాలు ఉన్నా కేసులు నమోదు చేయడం లేదని, దీనిపై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాకి బుక్ ఉందని కథలు చెబుతున్నారు. డ్యూటీలో ఉన్న పోలీసులను దూషించినా కేసులు పెట్టరా? ఆ కాకి బుక్ కాంగ్రెస్ పార్టీకి చుట్టంలా మారిందా? అని విమర్శించారు. అఖిల్ అనే కార్యకర్త పోలింగ్ బూత్‌లోకి వెళ్లి బీఆర్ఎస్ ఏజెంట్‌ను చంపేస్తానని బెదిరించినా కేసులు లేవని ఆరోపించారు.

రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కూని చేస్తే కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో అద్భుత మెజారిటీ సాధించామని, బీఆర్ఎస్‌కు అధికారం ఉన్న కొన్ని మున్సిపాలిటీలలో చైర్మన్ ఎన్నికలు నిర్వహించడం లేదని ఆరోపించారు. అక్రమంగా కొన్ని చోట్ల చైర్మన్లు చేసుకున్నారని విమర్శించారు. వెంటనే రైతు బంధు విడుదల చేయాలని, లేకపోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

పోలీసులు ప్రభుత్వ ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, గుండా పాలన నడుస్తోందా అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టే ధైర్యం లేక బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి వికృత ఆనందం పొందుతున్నారని విమర్శించారు. రేపు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుంది. ఎవ్వరిని వదిలేది లేదు. ప్రతి విషయం డైరీలో నమోదు చేస్తున్నాం. పోలీసుల వ్యవహారంపై అసెంబ్లీలో చర్చిస్తాం” అని స్పష్టం చేశారు.చట్టాన్ని అతిక్రమించిన వారిని శిక్షించాలే తప్ప, రాజకీయ వేధింపులు చేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి శశిధర్ రెడ్డి బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వైస్ చైర్మన్ మాల నర్సింహులుని మర్యాదపూర్వకంగా కలిసి ఉర్సు వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక



అల్లంపూర్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి): అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు సభ్యులు, నూతన వైస్ చైర్మన్ మాల నర్సింహులుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా వేసి సత్కరించారు. పట్టణ కేంద్రం భరత్ నగర్ కాలనీలో ఈ నెల 22 నుంచి 24 తేదీ వరకు 17వ ఉర్సు వార్షికోత్సవాలు ఘనంగా జరగనున్నాయి.వైస్ చైర్మన్ తప్పకుండా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన భరత్ నగర్ కాలనీ వాసులు బీ.జమ్మన్న, అడివన్న, వెంకటన్న, ఆంజనేయులు, వీరేశు తదితరులు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన

### బోవిన్ రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్యలి



అల్లంపూర్ (జనంసాక్షి): అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్ లోని భవాని ఫంక్షన్ హాల్ లో జరిగిన లివడ్డేపల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ చంద్రన్న గౌడ్ కుమారుడి వివాహ వేడుకకులి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. కార్యక్రమం లో నాసనూర్ మాజీ సర్పంచ్ లక్ష్మన్న, యాపదిన్నె రంగన్న, వెంకట్రాం నగర్ తిప్పన్న పాల్గొన్నారు.

## కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో డ్రిప్ పైపుల ఫ్యాక్టరీ దగ్ధం

అల్లంపూర్ ఫిబ్రవరి 21(జనంసాక్షి): అల్లంపూర్ నియోజకవర్గంలో అయిజా పట్టణ పరిధిలో ఉన్న ఒక డ్రిప్ పైపుల ఫ్యాక్టరీలో అకస్మాత్తుగా కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ డ్రిప్ పైపులు, ముడిసరుకు మరియు యంత్రాలు మంటల్లో చిక్కుకొని పూర్తిగా దహనమయ్యాయి. అగ్ని వేగంగా వ్యాపించడంతో సమీప ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు..ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే ఫ్యాక్టరీ యాజమాన్యానికి మూడు కోట్ల వరకు ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది.విద్యుత్ లోపాల వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు...స్థానికులు ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, విద్యుత్ వ్యవస్థను తరచూ పరిశీలించాలని కోరుతున్నారు... మండల ప్రజలు కోరుతున్నారు.



## కున్సీ పాఠశాలకు భద్రాద్రి ఫౌండేషన్ 75 వేల విరాళం



కృష్ణ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) : భద్రాద్రి ఫౌండేషన్ దాతృత్వంతో కృష్ణ మండలం కున్సీ పాఠశాలకు ఆ సంస్థ తమ తల్లిదండ్రుల చేతుల మీదుగా కున్సి ఉన్నత పాఠ శాలకు రూ. 75,022/-లను విరాళంగా ఉపాధ్యాయుడు రామకృష్ణ అందజేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో భద్రాద్రి ఫౌండేషన్ తరపున కున్సి ఉన్నత పాఠశాల విద్యార్థుల కు చేయూతగా ఉండాలని భావించి రూ. 75,022/- లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషికి విరాళంగా అందజేశారు. దాతృత్వ గుణం కలిగిన రామకృష్ణ సేవాభావాన్ని మెచ్చుకుంటూ, ఈ విరాళాన్ని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సమర్థవంతంగా వినియోగిస్తామని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సంతోషి తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత రామకృష్ణ వారి తల్లిదండ్రులు,ధన్వాడ ఉన్నత పాఠ శాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ , ఉపాధ్యాయులు నరేందర్ , ఖాశీంఅలి , నరసింహులు, సత్యనారాయణ రెడ్డి , సౌమ్య స్వాతి,గీత, నాగేష్, రాధిక , సుదర్శన్ , హరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 13 మంది విద్యార్థులకు గురుకుల దరఖాస్తులు



రేవల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో గల పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4వ తరగతి చదివే విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో 5, 6వ తరగతి నుండి 9వ తరగతిలో ప్రవేశముకై 2026-27 విద్యా సంవత్సరానికి గాను డా.బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 13 మంది విద్యార్థులకు దరఖాస్తు చేయించడం జరిగింది. చదువును ప్రోత్సహించాలనే ఉదేశ్యంతో పాఠశాలలో గురుకుల పాఠశాలకు అప్లై చేసిన విద్యార్థులందరికి గ్రామానికి చెందిన కల్మూరి కుర్మయ్య తండ్రి పెంటయ్య విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు శీను, కేతేపల్లి రాజు, కుంటి మధు, ప్రచార కార్యదర్శి కిరణ్, కుంటి పరమేష్, తప్పేట గోవర్ధన్ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, యువకులు పాల్గొన్నారు.

## 16 అవార్డులో మున్సిపల్ ఏఈ కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి .. పర్యటన

అల్లంపూర్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి): ఐజ పట్టణంలో16వార్డ్ లో ఇంటింటికి తిరిగి మిషన్ భగీరథ నల్లా ఎవరి ఇంటికైతే లేవో వాళ్లకు నల్ల కలెక్షన్ ఇవ్వాలని రాజు రాజశేఖర్ సిబ్బందికి ఆదేశించారు ఇంటింటికి తిరిగి చూపించడం జరిగింది. అందుకు మున్సిపల్ ఏఈ గారు స్పందిస్తూ వాటర్ కనెక్షన్ లేని ప్రతి ఇంటికి మున్సిపల్ రూల్స్ ప్రకారంగా సత్వరమే కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి. 16 వార్డు కౌన్సిలర్ మద్దిలేటి తోపాటు కొందరు వార్డు సభ్యులు పుల్లన రాజు, ఈదన్న, సురేష్,బాలరాజు పాల్గొనడం జరిగింది.



## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు

### ఎస్సై వెంకటేశ్వర్లు

నారాయణపేట ఫిబ్రవరి 21(జనంసాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు హనుమంత్, అశోక్ లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకుల వద్ద అకస్మి కంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచ రిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమి నల్ రికార్డులతో సరి పోల్చా రు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## గెలవకముందు ఒక పార్టీ గెలిచిన తర్వాత ఇంకో పార్టీ

- బిజెపి పార్టీకి ద్రోహం చేసిన పాత తాండ సర్పంచ్ శ్రీను నాయక్
- ధైర్యం ఉంటే సర్పంచ్ పదవికి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా గెలవాలి
- వనపర్తి జిల్లా గిరిజన మోర్చా తిరుపతి నాయక్

రేవల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి): స్థానిక ఎలక్షన్ లో కేశంపేట పాత తాండ భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శ్రీను నాయక్ బిజెపి పార్టీ నాయకుల సహకారంతో సర్పంచ్ గా గెలిచి మూడు నెలలు అవ్వక ముందే సొంత పార్టీని ద్రోహం చేసి తన సొంత లాభాల కొరకు అధికార పార్టీకి అమ్ముడుపోయాడని వనపర్తి జిల్లా బిజెపి గిరిజన మోర్చా నాయకుడు తిరుపతి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఆరోజు ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రచారంలో భాగంగా వేరే పార్టీలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను గేటు ముందర కూడా రానివ్వకుండా మెడబట్టి బయటికి పంపిస్తా పంపిస్తానని అన్నారు. కానీ ఈరోజు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఏ విధంగా పాత తాండ సర్పంచ్ నీ తమ పార్టీలో చేర్చుకుంటారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో పాత తాండ ప్రజలు భారతీయ జనతా పార్టీ మీదా నమ్మకంతో సర్పంచ్ ను గెలిపించారు, ఇప్పుడు సర్పంచ్ గెలిచిన తర్వాత ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేసి తండా ప్రజలను మోసం చేయడం చాలా దారుణమని తిరుపతి నాయక్ అన్నారు. ఇప్పుడు సర్పంచ్ గెలిచిన తర్వాత నేను స్వతంత్ర అభ్యర్థి అని అంటున్నా కేశంపేట పాత తండా సర్పంచ్ శ్రీను నాయక్ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో నిన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ సర్పంచ్ శ్రీను నాయక్ అతనికి ధైర్యం ఉంటే సర్పంచ్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉండి గెలవాలి లేదా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండి సర్పంచ్ గా గెలవమని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకులు తిరుపతి నాయక్ సవాల్ విసిరారు.

## యథావిధిగా ప్రజావాణి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కా లికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 23వ తేదీ (సోమవారం) నుండి యథావిధిగా నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారా నికి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఆకట్టుకున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- అర్ధరాత్రి వరకు కొనసాగిన మ్యాచులు
- ప్రీ క్వార్టర్ ఫైనల్ చేరిన నారాయణపేట జిల్లా మహిళల,పురుషుల జట్లు

**మక్తల్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** గ్రామాల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి దేశానికి నైపుణ్యం గల క్రీడాకారులను అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ లో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ డిగ్రీ కళాశాల మైదానంలో 20వ తేదీ నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి అర్ధరాత్రి వరకు మ్యాచ్‌లు కొనసాగాయి.రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 66 టీంలు సుమారు 1200మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటున్నారు. నారాయణపేట జిల్లాలో మొదటిసారిగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈపోటీలు విజయవంతం కోసం నారాయణపేట జిల్లా యువజన క్రీడ సమైక్య ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.



**ఆకట్టుకున్న నారాయణపేట జిల్లా మహిళ,పురుషుల టీంలు**

నారాయణపేట జిల్లా మహిళల ,పురు షుల జట్లు ఆడిన మ్యాచ్‌లను అద్భుతంగా ఆడి అన్ని ఆటలో ప్రత్యర్థ టీంలను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాయి. ఉత్కంఠభరితంగా జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రీడాభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఆటగాళ్లను ప్రోత్సహించారు.మ్యాచ్‌లను తిలకించడానికి వచ్చిన అభిమానుల కోసం గ్రౌండ్ లో ప్రత్యేక ఏర్పాట్లను జిల్లా యువజన క్రీడ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి వెంకటేష్ శెట్టి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పిడిలు నర్సిములు, రత్నయ్య,బాలరాజ్ గౌడ్, వెంకటప్ప, రామకృష్ణ రెడ్డి, అనంత సేన, ఊసు రవి, శ్రీధర్ గౌడ్, సాయినాథ్,మౌలాలి,రాజేశ్వరి, పరంజ్యోతి,రాజశేఖర్, నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్, ఈశ్వర్, నరేష్, రూప, స్వరూప, రేణుక, పర్వీన్ బేగం పిఈటి లు పాల్గొన్నారు.



## సహకార సంఘాల బలోపేతానికి కేంద్రం కృషి



**వెల్దుర్తి ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సహకార సంఘ చైర్మన్ వెంకటరమణ పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం నుంచి రైతుల సంక్షేమం కొరకు మంజూరు చేసిన హార్వెస్టర్ను రోటి మేకర్ తో పాటు గడ్డి కట్టు మిషను మంజూరు చేయడం జరిగింది దీంతో శనివారం వెల్దుర్తి సహకార సంఘానికి మంజూరైన హార్వెస్టర్ను చైర్మన్ తో పాటు సంఘం సభ్యులు వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం పలు మిషన్లను మంజూరు చేస్తుందని రైతులు ప్రతి ఒక్కరు వీటిని వినియోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు అలాగే సంఘాల బలుపేతానికి ఈ మిషన్లు ఎంతగానో దోహదపడతాయని వారన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెంటారెడ్డి జగ్గ శ్రీనివాస్ గౌడ్ తన్నీరు విట్టల్ పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనానికి భూమి పూజ



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21( జనంసాక్షి):** మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనానికి ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగని సునీత యాదగిరి, ఉప సర్పంచ్ కుంట రాజు, మాజీ ఉపసర్పంచ్ మనోజ్ కుమార్, వార్డ్ సభ్యులు, వివో లీడర్స్, మహిళా సంఘం సభ్యులు,ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలందరూ పాల్గొనడం జరిగింది.

## రేపటితో ముగియనున్న పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ

- ఎస్సీ, బిసి,ఎస్టీ అభ్యర్థులు అర్హులు
- జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి

**సంగారెడ్డి, పిబ్రవరి 21(జనంసాక్షి):** టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ఆర్‌బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు ఈ నెల 22 లోగా చేసుకోవాలని జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి , టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో tsstudycircle . coin ýË దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నం 91822 20112 లో సంప్రదించాలని కోరారు.



## పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం

**చిన్న శంకరంపేట (జనంసాక్షి):** ప్రాథమిక పాఠశాల గజగట్లపల్లి నందు తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల హెచ్‌ఎం వి గాలయ్య అధ్యక్ష తన తల్లిదండ్రులతో ప్రాథమిక పాఠశాల గజగట్లపల్లి యందు మీటింగ్ పెట్టడం జరిగింది.ఇట్టి సమావేశానికి గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం, ఉప సర్పంచ్ బర్మల రాజు, ఘ్యూరాజ చైర్మన్ తుమ్మల రాణి, గ్రామ పంచాయతీ సెక్రటరీ సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, పాఠశాల ఉపాధ్యాయులు . రమేష్, వీ. కవిత పాల్గొన్నారు. ఈ యొక్క సమావేశంను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ విద్యార్థులకు మంచి బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పాఠశాలకు ప్రతి రోజు తప్పకుండా హాజరయ్యేలా బాధ్యత విద్యార్థుల తల్లి దండ్రుల దేనని, ఆ దిశగా పేరెంట్స్ శ్రద్ధ తీసుకోవాలని దిశానిర్దేశం చేసారు. ఉప సర్పంచ్ రాజు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు ప్రతిరోజు పంపించాలని కోరారు.



## దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో 37 దరఖాస్తులు స్వీకరణ

### జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారావు



**గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదేశాల మేరకు దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని, దివ్యాంగులతో దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్నప్పటికీ, దివ్యాంగుల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లతోపాటు ఇతర సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు ఈ కార్యక్రమం దోహదపడు తుందన్నారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అర్హులైన దివ్యాంగులకు వేగవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇక నుంచి ప్రతి నెల మూడో శనివారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, సంబంధిత శాఖల ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో (జనంసాక్షి):** వనపర్తి పట్టణం 9 వార్డ్ కు చెందిన యాపర్ల బోయ బిసన్న, నూతన గృహ ప్రవేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డీ నిరంజన్ రెడ్డి హాజరై,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట, మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు,కౌన్సిలర్ శంకర్ నాయుడు,వడ్డే రమేష్,మధు. నజీర్,మన్యం నాయుడు, రవీందర్, పాల్గొన్నారు.



## వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం గీత స్కూల్ ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపిక

**తూప్రాన్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని బి. మహతి తయారు చేసిన " వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం " అనే అంశం పై తయారు చేసిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. జనవరి 7 నుండి 9 వరకు కామారెడ్డి లో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో దక్షిణ భారత స్థాయి తోపాటు జాతీయ స్థాయికి సైతం ఎంపికయ్యింది. దక్షిణ భారత స్థాయిలో సంగారెడ్డి జిల్లా కొల్లూరులో జనవరి 19 నుండి 23 వరకు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో సైతం తృతీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మహతిని అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మట్టి తరలిస్తున్న 8 ట్రాక్టర్లు, 1 జెసిబి స్వాధీనం కేసులు నమోదు



**తూప్రాన్, (జనంసాక్షి):** మండలంలోని గణపూర్ గ్రామ శివారులో అక్రమంగా మట్టి తరలింపు జరుగుతున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. తూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. దాడిలో భాగంగా అనుమతి పత్రాలు లేకుండా మట్టి తరలిస్తున్న 8 ట్రాక్టర్లు , 1 జెసిబి యంత్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు సంబంధించి కేసులు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న వాహనాలను సురక్షిత భద్రత నిమిత్తం తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

## ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించాలి

### బాల్యవివాహాలను నిర్మూలిద్దాం



**చిన్నశంకరంపేట (జనంసాక్షి):** ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మఅన్నారు. చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో స్థానిక కళ్యాణ మండపంలో శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భేటీ బచావో కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, ప్రతి ఇంట్లో ఆడపిల్ల పుడితే పండగ జరుపుకోవాలని ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించాలనేది ఈ భేటీ బచావో కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ గౌడ్, సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నర్సింలు, ఎన్జీవో ప్రతినిధి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి పద్మ, వార్డు సభ్యులు, లావణ్య అంగన్వాడి టీచర్లు జ్యోతి, స్వప్న, భవాణి పిల్లల తల్లులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి ఆరోగ్యంగా ఉండండి : జిల్లా పర్యాటక అధికారి నరసింహ



**వీపనగండ్ల, జనవరి 22 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని కళాజాత బృందం తమ ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు దోమల వల్ల వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహా ఇచ్చారు. ప్రజల ఆరోగ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల ద్వారా నిధులు కేటాయించి డ్రైనేజీ వ్యవస్థను మారుస్తున్నారని దోమలు వచ్చే అవకాశం లేదని అన్నారు. గ్రామ ప్రజలు తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం వారు సీజనల్ వాదులు ఏ విధంగా కలుగుతాయి వాటి నివారణ ఏ విధంగా ఉంటుంది అనే విషయాలను తమ ఆటపాటలతో వివరించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఏర్పుల నాగరాజు, వార్డు సభ్యులు చింతల రవి కుమార్ ,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం జిల్లా నాయకులు సువర్ణ, కళాకారులు గుడిసె శివలింగం దప్పు నరసింహ,డి. కృష్ణయ్య, శ్రీనివాసులు ,ఎం రాధా,ఎం శ్రీదేవి తోపాటు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ టూర్లో భాగంగా మహబూబ్ నగర్ ఫస్ట్‌ను సందర్శించిన విద్యార్థినులు

**మహబూబ్ నగర్ (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన తెలంగాణ గురుకుల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా 75 మంది విద్యార్థినులు మహబూబ్ నగర్ నగరంలోని బికె రెడ్డి కాలనీలో గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో ఉచితంగా నిర్వహిస్తున్న మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను వారు సందర్శించారు. విద్యార్థినులతో పాటు అధ్యాపక బృందం కూడా పాల్గొని, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర అవగాహన పొందారు. ఈ సందర్శనలో భాగంగా మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ సెంటర్‌లో కొనసాగుతున్న వివిధ కోర్సులను విద్యార్థినులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా బ్యూటీషన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, కంప్యూటర్ శిక్షణ వంటి తదితర కోర్సులపై వారు ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ప్రతి విభాగంలో ట్రైనర్లు అందిస్తున్న శిక్షణ విధానం, ప్రాక్టికల్ సెషన్లు, ఉపయోగిస్తున్న ఆధునిక పరికరాలు, కోర్సుల వ్యవధి, అర్హతలు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విద్యార్థినులు ప్రశ్నలు అడిగి సమగ్రంగా తెలుసుకున్నారు. బ్యూటీషన్ కోర్సులో అందిస్తున్న మేకప్ టెక్నిక్స్, హెయిర్ స్టైలింగ్, స్కిన్ కేర్ విధానాలు వంటి అంశాలు విద్యార్థినులను ఆకట్టుకు న్నాయి. ఫ్యాషన్ డిజైనింగ్ విభాగంలో డిజైన్ కాన్సెప్ట్ తయారీ, కటింగ్ ఉ స్టిచింగ్ పద్ధతులు,




వస్త్రాల ఎంపిక, మార్కెట్ డిమాండ్ వంటి విషయాలపై వారు అవగాహన పొందారు. మగ్గం వర్క్ శిక్షణలో సంప్రదాయ నైపుణ్యాలను ఆధునిక రూపంలో ఎలా వినియోగించుకోవచ్చో ట్రైనర్లు వివరించారు. కంప్యూటర్ శిక్షణ విభాగంలో బేసిక్ కంప్యూటర్ నైపుణ్యాలు, డిజిటల్ లిటరసీ, ఆన్‌లైన్ సేవల వినియోగం, డేటా ఎంట్రీ, టైపింగ్ స్కిల్స్ వంటి అంశాలపై విద్యార్థినులు ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో అందిస్తున్న శిక్షణ పూర్తిగా ప్రాక్టికల్ ఆధారంగా ఉండడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు రూపకల్పన చేయడం, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలపై మార్గదర్శకత్వం కల్పించడం వంటి అంశాలు విద్యార్థినులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన ప్రాథమిక సూచనలు, మార్కెటింగ్ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం విశేషంగా నిలిచింది. విద్యార్థినులు తమ భవిష్యత్తులో చదువుతో పాటు ఒక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం ఎంత ముఖ్యమో ఈ సందర్శన ద్వారా గ్రహించినట్లు తెలిపారు. సమా జంలో ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు, గ్రామీణ ప్రాంతాల యువతికి ఇలాంటి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఇండస్ట్రియల్ టూర్ విద్యార్థినులకు కొత్త అనుభవాన్ని అందించడంతో పాటు, నైపుణ్యాధారిత విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో (జనంసాక్షి):** గోపాల్ పెట్ మండలం, బుద్దారం గ్రామానికి చెందిన కావలి అర్జునయ్య,ఈశ్వరమ్మ, కుమారుడు నవీన్, లాస్యలల వివాహానికిమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై,నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. మాజీ మంత్రి వెంట సర్పంచ్ శేఖర్ గౌడ్,యస్.శ్రావణ్ కుమార్,ఉప సర్పంచ్ శివాజీ,మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ జాంప్ల, మాజీ ఎంపీటీసీ అర్రు విష్ణు,కావలి కృష్ణయ్య,కృష్ణా రావు,లచ్చ గౌడ్,లక్ష్మయ్య ,గోపాల్ రావు,వెంకటస్వామి,దస్తగిరి,ఓంకార్ వెంకటేష్ పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి అండ

### ఎమ్మెల్యే మెగా రెడ్డి చేయూత

**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన గుంపర్ పల్లి గట్టయ్య మరణించినందున మన వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాలు మేరకు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లిరెడ్డి చర్ల శ్రీహరిలి చేతుల మీదుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండ లం కాంగ్రెస్ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి టౌన్ ప్రెసిడెంట్ గోవిందు, రామచంద్రయ్య యాదవ్, విష్ణు ముదిరాజ్, అబ్దుల్ సమీర్, రాజా వర్ధన్, వెంకటయ్య, వెంకటేష్, రవి పాల్గొనారు.



## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న



**వెల్దుర్తి ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** వెల్దుర్తి ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కే వరలక్ష్మి తన సొంత నిధులతో సుమారు పదివేల రూపాయల నిధులతో 100 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేయడం జరిగింది విద్యార్థులు త్రాగునీటి విషయంలో నీటి కుళాయి వద్ద గ్లాస్ తో ఒక్కొక్కరు తాగడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్య విద్యార్థులకు తన వంతు సహాయంగా ప్రతి ఒక్క విద్యార్థులకు ఈ వాటర్ బాటిల్ పంపిణీ చేయడం అభినందనీయమని హెచ్ఎం సాంబయ్య అన్నారు ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు వరలక్ష్మి వలె ఏదో ఒక సహాయాన్ని చేసి వారి దాతృత్వాన్ని నిరూపించుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం సుజన ఎన్ రినారై , కే దివ్య పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్ (జనంసాక్షి):** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జెసి నగేష్ ను నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసేవలో విభజన పారదర్శకత క్రమశిక్షణతో పనిచేస్తున్న బాధ్యత గుర్తు చేసిందని అన్నారు ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే అభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యల పరి ష్కారంనా ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు సుధీర్ గౌడ్ దావూద్ నర్సమ్మ ఇలియాస్ పాల్గొన్నారు.



## గొట్లమిట్ట గ్రామంలో పశు వైద్య శిబిరం



**కోహెడ (జనంసాక్షి):** మండలంలోని గొట్లమిట్ట గ్రామంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖవారి సహకారంతో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ చింతలపల్లి విజయరాజిరెడ్డి, ఉపసర్పంచ్ వేముల మౌనిక- శ్రవణ్‌లు ప్రారంభిం చారు. శిబిరంలో పశువులకు టీకాలు, పశు గర్భకోశ వ్యాధులకు చికిత్స లు చేశారు. అలాగే లేగ దూడలకు నట్ట ల మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పశువైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి షాదుల్లా, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**కొల్చారం, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** కొల్చారం మండలం అంశానపల్లి గ్రామపంచాయతీ నందు రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి శనివారం అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గీత రమణ, ఉప సర్పంచ్, గ్రామ రైతులు, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్వేత కుమారి, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాల్గొన్నారు. అలాగే ఎనగండ్ల రైతు వేదిక నందు రైతులకు ఆత్మ సౌజన్యంతో“రైతుల సామర్థ్య వికాసం, నైపుణ్య అభివృది, మద్దతు సేవలు” శిక్షణ కార్యక్రమము నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకలవ్య ఫౌండేషన్ మెదక్ రీజనల్ ఆఫీసర్ చంద్రశేఖర్, కౌడిపల్లి డివిజన్ ఏడిఏ పుణ్యవతి, ఎనగండ్ల క్లస్టర్ ఏవో ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ అభియాన్ వర్క్ షాప్ పై అవగాహన

**మెదక్, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ వర్క్ షాప్ నిర్వహిం చారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష హాజరయ్యారు . వర్క్ షాప్ కు సంబంధించి తగు సూచనలు కార్య కర్తలకు అందించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ భూచేష్ యాదవ్, కౌన్సిలర్లు శంకర్ గౌడ్, శ్రీకాంత్, నిరంజన్ దాస్ లకు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బొక్క నరసింహారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సర్పంచ్ శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మరియు వార్డు కౌన్సిల్ శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ భూచేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు సర్పంచ్ బాలరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంగీత, మహిళా మోర్చా మల్లికా, నూతన సర్పంచులు నూతన వార్డు కౌన్సిలర్లు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం



**నంగునూరు ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన మాలమంగళి మల్లేశం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు స్థానిక నాయకులు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి కమల్ షరీఫ్, కోనేటి సత్యం, ఎలా రాజేంద్ర, పరమాండ్ల మల్లేశం, జాజాల చందు, జాజాల కనకరాజు, నీల నాగయ్య కాటం లక్ష్మయ్య గోవిందారం మల్లేశం గోవిందారం బాల రాజ్ కాటం వంశీ మేడోజ్ మహేష్ మాలమంగళి పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాగుల్దేవ్ పల్లిలో అంబేడ్కర్ జెండా దగ్ధం

### కులోన్మాదులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మార్పీఎస్



**హత్నూర, (జనంసాక్షి):** మండలంలోని నాగుల్దేవ్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జెండాపై పెట్రోలు పోసి నిప్పంటించి దగ్ధం చేసిన కులోన్మాదులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగల్ల బుచ్చేంద్ర డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న జిన్నారం సీఐ, ఎస్ఐ శ్రీధర్ రెడ్డిలు శనివారం గ్రామానికి చేరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించి డెబ్బయారేళ్ళు గడిచిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు అవమానాలు తప్పడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.సమ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాటం చేసి, సామాజిక, రాజకీయ,ఉద్యోగ రంగాల్లో అందరికీ సమాన అవకాశాలు పొందేలా సమగ్రమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ పై కొందరు కులోన్మాదులు విషం గక్కుతున్నారని వారు మండిపడ్డారు.దాడులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని వారు ఆరోపించారు.జెండాను దగ్ధం చేసిన కులోన్మాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## గురుకుల ఎంట్రన్స్ పరీక్షకు సర్వసిద్ధం

**మల్దకల్ (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఆదివారము గురుకుల7వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే



తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీసెట్)-2026కు సర్వం సిద్ధం చేసినట్లు చీఫ్ సూపర్డెంట్ విజయలక్ష్మి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సురేష్ రావుతెలిపారు.ఆదివారంజరగనున్నఈ పరీక్ష కు 262 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు.ఉదయం 11:00గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్ష ఉంటుందని,పరీక్ష ప్రారంభమైన 10 నిమిషాల తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 23న నూతన సర్పంచులకు ట్రైనింగ్

**మిడ్జిల్ (జనంసాక్షి):** ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచులకు ఈనెల 23 నుండి 27 వరకు ఐదు రోజుల ట్రైనింగ్ ఉంటుందని. శనివారం ఎంపీటీవో గీతాంజలి. ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ నిర్వహించబడుతుందని. నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లకు. ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కేజీబీవీ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ గౌడ్,నారాయణ



**రేగోడ్, (జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన రేగోడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామగౌడ్,నారాయణ, కార్యకర్తలతో కలిసి విద్యార్థినిల పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగోడు కేజీబీవీ లో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కస్తూర్బా ప్రిన్సిపల్ స్వయంప్రభను హెచ్చరించారు.ఈ ఘటనపై ఉన్నత అధికారులు పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మాజీ పీఏసీఎస్ శ్యామ్ రావు కులకర్ణి స్థానికంగా లేకపోవడంతో విషయం తెలుసుకొని ఉపాధ్యాయులతో మాట్లాడి పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారని తెలిపారు. విద్యార్థినిలను ఉపాధ్యాయులు ఆరోగ్యవంతమైన వాతావరణంలో ఉండేలా చూడాలని వారు కోరారు. ఏదైనా అవసరముంటే వారు అన్ని విధాల అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో సంగప్ప, వార్డ్ మెంబర్ దత్తు,అంజా గౌడ్,ఎల్ రాజు,సతీష్,చాంద్ పాషా,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



**చిన్నశంకరంపేట (జనంసాక్షి):** చిన్నశంకరంపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.ఖాజాపూర్ సర్పంచ్ బాలస్వామి, ఉప సర్పంచ్ అక్బర్, తండా సర్పంచ్ ప్రియనాయక్, తో పాటు ఖాజాపూర్.ఖా జాపూర్ తండా గ్రామానికి చెందిన సుమారు 80 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, చిన్న శంకరంపేట మండల నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షించి తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని సర్పంచ్లు మన్నే బాలస్వామి, ప్రియా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్య నారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, యాదవ రావు, పెద్ద అక్బర్, మాజీ ఎంపీటీసీ పోచయ్య, ప్రభాకర్, తీగుళ్ల బిక్షపతి, సిద్దా గౌడ్, రాజశేఖర్, యాదగిరి, గ్రామ అధ్యక్షుడు నర్సింలు, పోచయ్య, నరేష్ లు ఉన్నారు.

## ఉపాధ్యాయ అవతారం ఎత్తినజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**చిన్నశంకరంపేట (జనంసాక్షి):** చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కు వార్షిక పరీక్షలపై మోటివేషన్ క్లాసులు తీసుకున్నారు.ఏ ఏ సబ్జెక్టు ను



ఏ విధంగా చదవాలో వివరిం చారు. పలు మోటివేషన్ క్లాసులు చెప్పారు.పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్,వివిధ భాష సామర్థ్యాల ను పరిశీలించి,పలు గణిత సమస్యలను పరిష్కరిం చారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగిం చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండాల శివాలయ అభివృద్ధికి రూ. 50 వేల విరాళం

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.50 వేల రూపాయలు తన అనుచరులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ద్వారా శనివారం ఆలయ ఈవో ప్రసాద్ కు అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తమ వంతుగా ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ, సంతోష్ శర్మ, సురేష్ శర్మ, కృష్ణయ్య శర్మ, వీరేశం శర్మ పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన

- మాజీ జడ్పీటిసి, వడ్డేపల్లి శ్రీనివాసులు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్క చంద్రశేఖర్ రెడ్డి



**అలంపూర్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో భవాని ఫంక్షన్ హాల్ నందు మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్ అన్న కీ.శే. నాగేశ్వరరావు కుమారుడు నిరంజన్ గౌడ్ వెడ్స్ అఖిలల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వడ్డేపల్లి మండలం, కోయిల్దిన్నె గ్రామంలో కురువ రాజమోహన్ కుమారుని కేశఖండనం మరియు సత్యనారాయణ స్వామివ్రతం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనివాసులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలుకుంట్ల సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ విజయభాస్కర్, మాజీ కౌన్సిలర్ అజయ్ కుమార్, మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, లాయర్ సంజీవరెడ్డి, లక్ష్మీనారాయణ, అయ్యన్న, సాంబశివరావు, మాజీ ఎంపిటిసి రోషన్న, చౌరస్తా రాము, వెంకట రామన్ గౌడ్, కే కృష్ణుడు, కే రామకృష్ణ, కే జయరాముడు, కే మద్దిలేటి, వెంకటేష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి రవి, నడిపి తిక్కయ్య, బ్రహ్మం, పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాల భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**మహబూబ్ నగర్ (జనంసాక్షి):** మహబూబ్ నగర్ పట్టణం బోయపల్లి లో 20కోట్ల అంచనాతో చేపట్టిన మైనారిటీ గురుకుల పాఠశాల భవన నిర్మాణం మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం మైనార్టీ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులు ఆయన పరిశీలించారు. అకడమిక్ బ్లాక్, డార్మిటరీ, డైనింగ్ కమ్ కిచెన్ , ప్రిన్సిపల్ క్వార్టర్ నిర్మాణం మొత్తం పూర్తయింది కాని, డార్మెటరీలో పూర్తి చేయాల్సిన మిగిలిన పనులు మార్చి 15 నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని అని సంబందిత అధికారులు కాంట్రాక్ట్ ఏజెన్సీ వారిని ఆయన ఆదేశించారు.



## నేడు శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి కళ్యాణ మహోత్సవం

- భారీ సంఖ్యలో హాజరు కానున్న భక్తులు
- పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో ఉత్సవాలు



**సంగారెడ్డి, (జనంసాక్షి):** సదాశివాపేట పట్టణంలోని తుల్జాసింఘ్ భాగ్‌లో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి పూర్వ విద్యార్థుల బృందం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 22 ఆదివారం ఉదయం 11-09 గం.లకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకు తెలిపారు. ఆదివారం ఉదయం .8-30 గంటలకు సదాశివపేటలోని బసవేశ్వర మందిరములో పార్వతీ పరమేశ్వలకు పూజ కార్యక్రమము నిర్వహించి ఊరేగింపుగా శ్రీరామ కళామందిరము, శ్రీచెన్న బసవేశ్వర మందిరము, శ్రీ గడిమైసమ్మ మందిరము, శ్రీదుర్గ భవాని మందిరము మీదుగా శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జునస్వామి మందిరం చేరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ పురోహితులు మడుపతి బస్వరాజ్స్వామి ఆధ్వర్యములో కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల మిత్రబృందం (1983-84) ప్రభుత్వ జూనియర్ కళాశాల, సదాశివపేట ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 7-00 గంటలకు భజన కార్యక్రమము అనంతరం ఆలయ ప్రాగంణములో పల్లకీ సేవ, మహా ఆరతి, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మల్లికార్జున స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

**పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం పురపాలక చైర్మన్‌కు ఆహ్వానం..**

మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## సెరిబెల్లార్ ట్యామర్ మెదడు శస్త్ర చికిత్సతో ఓ యువకుడి ప్రాణాలు కాపాడిన వైద్యులు



**మహబూబ్ నగర్ అర్బన్, ఫిబ్రవరి 21(జనంసాక్షి):** మెదడులోని సెరిబెల్లార్ ప్రాంతంలో ఏర్పడే క్లిష్టమైన గడ్డలు ( ట్యూమర్లు) తీవ్రమైన నరాల సంబంధ సమస్యలకు కారణమవుతాయని మలక్ పేట యశోదా హస్పిటల్స్ సినియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల తెలిపారు. శనివారం మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇటీవల యశోదా హస్పిటల్ లో న్యూరో సర్జరీ డాక్టర్స్ టీం ఒక అత్యంత క్లిష్టమైన కేసులో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రాత్లావత్ హరిలాల్ అనే యువకుడికి విజయవంతంగా చికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. రోగికి మెదడులో ఎడమ వైపు అత్యంత క్లిష్టమైన సెరిబెల్లార్ స్పేస్ ఆక్యుపయింగ్ లెషన్ ఉన్నట్లు గుర్తించి, సబ్ ఆక్సిపిటల్ క్లానియోటమీ చేసి సెరిబెల్లార్ గడ్డను పూర్తిగా తొలగించే శస్త్రచికిత్స చేసినట్లు డాక్టర్లు తెలిపారు. సర్జరీ తర్వాత రోగి పూర్తిగా కోలుకుని, ప్రస్తుతం సాధరణ శరీర పరిస్థితులతో పాటు తమ సూచనలు, సలహాలతో అతన్ని డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర తెలిపారు.

## మార్చి 2వ తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా ప్రజావాణి

- ఈ నెల 23వ తేదీ నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం
- ఆర్డీవో కార్యాలయాలు, తాసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహణ
- జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, (జనంసాక్షి):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని ఆర్డీవో కార్యాల యా లతో పాటు తాసిల్దార్ కార్యాలయంలో కూడా కొనసా గుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. ఈ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్‌డేస్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన జరుగుతుందని , మార్చి 02వ తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి యధావిధిగా కొనసా గుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు ఆర్డీవో, మండల స్థాయిలో అందజేయవచ్చని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**హత్నూర, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని తుర్కలఖానాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవంలో శనివారం ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు,వేద పండితులు ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు.అనంతరం అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వారి వెంట మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు, నాయకులు శ్రీకాంత్, కిషోర్, రాము తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు రాసిన శ్రీకారం ఓంకారం పుస్తకాలు ఆవిష్కరణ

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవధాని



**చేర్యాల (జనంసాక్షి) :** అంతర్జాతీయ మాతృ బాషా దినోత్సవం సందర్భంగా అర్జున పట్ల ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం అధ్యక్షతన సుమారు 3 గంటలపాటు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులగా ఎలికట్టే ఐలయ్య, రాష్ట్ర తెలుగు పాఠ్య పుస్తకాల రచయిత పద్య సారస్వత అధ్యక్షులు అవుసల భాను ప్రకాష్ ఆచార్య పాల్గొని ఉత్తేజ పూరితమైన భాషోపాన్యాసం చేశారు. అనంతరం పాఠ శాల ఉపాధ్యాయుడు. ఎం రామచంద్రమూర్తి స్వీయ సంపాదకీయం శిక్షణ నేతృత్వం సుమారు 60 మంది పాల్గొని విద్యార్థులు రాసిన శ్రీకారం ఓంకారం అనే రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. సుమారు 60 పద్యాలు అలవోకగా చదివిన విష్ణుకు నగదు బహుమతి,తెలుగు భాషలో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులకు నగదు బహుమతి అందచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్,ఉపసర్పంచ్ భూమాయ్య గౌడ్,శ్రీశైలం, ఉపాధ్యాయులు సరిత, రజిత, షాదుల్ల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని భానుప్రకాష్ కు ఘనసన్మానం చేశారు.

# సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన : ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో (జనంసాక్షి):** నిరుపేదల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యమవుతుందని, గతంలోనూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యాయని నేడు రూ. 5 లక్షలు మంజూరు చేస్తూ,నిరుపేదల ఇంటి కల నెరవేరుస్తున్న, ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గంలోని పలు మండలాలలో ఆయన పర్యటించి నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారుల గృహప్రవేశాలకుకి నూతన వస్త్రారని అందించిన అభినందనలు తెలియజేశారు.

1. మొదటగా వనపర్తి మండలం రాజపేట పెద్ద తండా గ్రామంలో భామిని పూర్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే ,హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు.
2. పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గొల్ల కురుమయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు.
3. వెల్టూర్ గ్రామానికి చెందిన కావలి రాజు ఇందిరమ్మ ఇంటికి గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు.
4. అనంతరం ఖిల్లా ఘణపురం మండలం సోలిపురం గ్రామానికి చెందిన షాపూర్ గౌరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు.
5. అనంతరం అదే గ్రామానికి చెందిన కోళ్ల నాగమ్మ, గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు.



6. సోలిపురం గ్రామానికి చెందిన జనిగే లక్ష్మమ్మ ,నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలు గన్న మా కుటుంబాలకు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి, మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన,ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ ఆర్థిక స్తోమత సరిగా లేక, ఇరుకు ఇళ్లల్లో ఉంటూ జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని, నిరాశ చెందిన మాకు రూ.5 లక్షల రూపాయలు అందజేసినా కాంగ్రెస్ ప్రభుత్వం అది కాలాలపాటు ప్రజలకు సేవలందించాలని వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక సహాయం

**పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య**

**ఊరుకొండ (జనంసాక్షి) :**మండలంలో మృతుల కుటుంబాలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ నాయకులు తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక సహాయం అందిస్తున్నారని కల్వకుర్తి పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడుగుల వెంకటమ్మ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని రాచాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకొని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుమారుడు ప్రభా కార్ కు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందిం చడం జరిగింది.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు గోవిందు, శంకర్, లక్ష్మయ్య, ఆంజనేయులు, జంగయ్ , పలువురు గ్రామస్తులు పాల్గొని మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలపడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**మల్దకల్ (జనంసాక్షి):** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆయా గ్రామాలకు సంబంధించి 86 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక మండలంకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.86,09,976 రూపాయలు గల చెక్కులు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు డబ్బులను వృధా చేయకుండా అవసరానికి



వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఝాన్సీరాణి,మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న,బిజ్వారం సర్పంచ్ వై,శైలజ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ తుమ్ కృష్ణారెడ్డి,మాజీ డైరెక్టర్ సవరన్న,మాజీ ఎంపీటీసీచంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొంకతి నరేందర్, పాల్గొన్నారు.

# కాటేపల్లి ఇంటిపై కాంగ్రెస్ దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన ఎంపీడి కే.అరుణ



**నారాయణపేట (జనంసాక్షి):** కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమ ణారెడ్డి ఇంటిపై జరిగిన కాంగ్రెస్ దుశ్చర్యను పాలమూరు ఎంపీడి కే అరుణ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.వెంటనే కాటేపల్లి వెంకటరమణారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధి ఇంటిపై దాడికి యత్నించడం అధికార కాంగ్రెస్ అహంకారం, దుర్మార్గపు చర్యకు నిదర్శనం అన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీసేలా కాంగ్రెస్ వ్యవహ రిస్తుందన్నారు.అసత్య ఆరో పణలతో బురద జల్లే ప్రయ త్నం చేసి, పారిపోవడం కాదు ఆధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ చేశారన్నారు.సవాల్ స్వీకరిం చలేక, ఎమ్మెల్యే ఇంటి పైకి రౌడీలను పురమాయించడం కాంగ్రెస్ ప్రతీకార రాజకీయా నికి అద్దంపడుతుం దన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా అధికార కాంగ్రెస్ దుందు డుకుగా వ్యవహరి స్తుందన్నారు.కామారెడ్డిలో కేసీఆర్,రేవంత్ రెడ్డిలను ఓడించడాన్ని జీర్ణించుకోలేక, మొన్నటి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోలేక కాంగ్రెస్,బి ఆర్ఎస్‌లు ఏకమై కక్ష రాజకీయం చేస్తున్నాయనీ ఆరోపించారు.

## పులిజాడలు గుర్తించలేక పోతున్న అధికారులు



**మల్దకల్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మంతకల్ మండలం బొంతకల్ మండలం మల్దకల్ మండలం నేతువానిపల్లి గ్రామ శివారులో చిరుత పులి సంచరించి రెండు ఆవు దూడలను చంపి తినేసింది. ఫారెస్ట్ అధికారులు రెండు రోజులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సందర్శించి చిరుత పులి జాడలను గుర్తించలేక పోతున్నారు. శుక్రవారం రాత్రి చిరుత పులి రోడ్డు దాటుతుండగా గ్రామస్తులు వీడియోలు ఫోటోలను బంధించి తీశారు.చిన్న తాండ గ్రామస్తులు భయాందోళనతో గురవుతూ ఉంటున్నారు. శనివారం ఫారెస్ట్ జిల్లా అధికారులు గుట్టలో ప్రాంతాల్లో వెళ్లి పరిశీలించి వెళ్లిపోయారు.

## నైతికంగా మున్సిపల్ ఎన్నికల్లో

# బిజెపి అభ్యర్థులే విజయం సాధించారు



**బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ**

**వనపర్తి బ్యూరో (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో నైతికంగా బిజెపి అభ్యర్థులే విజయం సాధించారని, వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ అన్నారు. శనివారం నాడు వనపర్తి పట్టణంలోని,బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా,డి.నారాయణ మాట్లాడుతూ తాజాగా జరిగిన వనపర్తి మున్సిపల్ ఎన్నికలలో, పట్టణ ఓటర్లు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను 33 వార్డులలో ఆశీర్వదించి, పెద్ద ఎత్తున కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయడం జరిగిందని,ఓటరు మహాశయులకు జిల్లా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు, 31 వార్డులకే పరిమితమయ్యాయని, బిజెపి మాత్రం 33 వార్డులలో పోటీ చేసిందని,17 వ వార్డులో డి. నిర్మల నారాయణ 260 ఓట్ల మెజారిటీ, 26 వార్డులో ఎం. విజయసాగర్ 34 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగిందని,10వ తేదీ సాయంత్రం వరకు బిజెపి అభ్యర్థులు, దాదాపు 12 వార్డులలో గెలవబోతున్నారనే, ఇంటలిజెన్స్ సమాచారంతో, కాంగ్రెస్ పార్టీ తెల్లవారుజామున మూడు గంటల నుండి 5:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేసిందని, ఓటుకు 4000 నుండి 8000 వరకు పంపిణీ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలవకపోతే వార్డులలో అభివృద్ధి జరగదని, స్కీములన్ని నిలిపివేస్తారని, ఓటర్లను బెదిరించి ఎక్కువ వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలిచినా, బిజెపి పార్టీదే నైతిక విజయం అని 4,13, 24, 28, 29, 32 వార్డులలో స్వల్ప తేడాతో బిజెపి కౌన్సిలర్లు ఓడారని, ఓటమికి అధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు అయ్యేవరకు, నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు, బిజెపి వైపు రావాలనుకుంటే బిజెపి పార్టీ తలుపులు తెరిచే ఉంచామని, రాబోయే రెండు నెలల్లో వనపర్తి పట్టణం , నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పార్టీలోకి చేరికలు జరగబోతున్నాయని, 2029 శాసనసభ ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా పనిచేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, 26వ వార్డు కౌన్సిలర్ ఎం. విజయసాగర్, ఎస్సీ మోర్చామాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ పాల్గొన్నారు.

## కౌన్సిలర్లనుగా ఎన్నికైన స్నేహితులను సన్మానించిన మిత్రబృందం



**వనపర్తి/కొత్తకోట (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ లో, ఇటీవల జరిగిన కౌన్సిలర్ ఎన్నికల్లో, చిన్ననాటి ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు జోయేజ్, పద్మ అయ్యన్న లు, ఎన్నికైన సందర్భంగా వారిని మిత్రబృందం ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తిరుపతయ్య, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, భాస్కర్ స్వాతి ,గవర్నమెంట్ రాజు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఉపసర్పంచ్

**చేర్యాల (జనంసాక్షి) :** చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన వల్లూరి యాదమ్మ కొన్ని రోజుల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ఉప సర్పంచ్ బంగారీగల్ల కిరణ్ యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించి యాదమ్మ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందచేశారు. ఆపదలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఉప సర్పంచ్ కి యాదమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్తీక్, శివ, సురేష్, రాకేష్, బాబు, శేఖర్, రాజు, రోహిత్, సాగర్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు..



# భరోసా సెంటర్ తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ

### లైంగిక వేధింపుల బాధితులకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుంది

**మెదక్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** లైంగిక వేధింపులకు గురైన మహిళలు, బాలలకు భరోసా సెంటర్ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌ను ఆయన సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించిన అదనపు ఎస్పీ, పోక్సో కేసులు, లైంగిక వేధింపుల బాధితుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, మానసిక కౌన్సిలింగ్, న్యాయ సహాయం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. లైంగిక దాడులు, వేధింపులకు గురైన మహిళలు, బాలల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారికి భయాందోళన కలగకుండా ధైర్యం కల్పించాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు ఎప్పటికప్పుడు న్యాయ, వైద్య సహాయం అందించడంతో పాటు మానసిక బలం చేకూర్చాలని, పోక్సో చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, వేధింపులు, అత్యాచారాలు, నిరాదరణకు గురైన మహిళలు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యపరమైన సేవలు, సామాజిక భద్రత, మానసిక ధైర్యం



అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. బాధితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఒకే చోట అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. లైంగిక వేధింపులకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు మరింత కఠినంగా ఉన్నాయని, లైంగిక వేధింపులు లేదా దాడులకు పాల్పడిన వారికి కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరోసా ఎస్ఐ శిరీష, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ శ్వేతతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు



**చేర్యాల (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని షాదిఖాన వద్ద చేర్యాల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీ కొమ్ము రాజేశ్వరి నర్సింగ రావ్ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. మహమ్మద్ నసీమా బేగంకు 21,000,వీరన్న పేటకు చెందిన పొన్నబోయిన నరేష్ కు 20,000 చెక్కులు అందించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు, బలహీనవర్గాలకు అండ దండగా ఉండి ఆదుకుంటుందని, వచ్చే రెండు నెలల్లో ఇందిరమ్మ ఇండ్లు,షాది ముబారక్,కల్యాణ లక్ష్మి చెక్కులు ఇచ్చి ఆదుకుంటుందని, గత ఎన్నికల మెన్ ఫెస్టో లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో బాగంగా త్వరలోనే తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు ఇచ్చేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో సబ్ కమిటీ వేయనున్నారని ఆయన తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావటానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు, మహమ్మద్ షరీఫా ఖాజా, 11 వ వార్డ్ ఇంచార్జి గుస్క వాసంతి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, శనిగారి బిక్షపతి, అంబటి అంజయ్యగౌడ్, తుమ్మలపల్లి సంతోష్ , శ్రీనివాస్, పిట్టల మహేష్ మహమ్మద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### శ్రీ మోక్ష ఎండో క్రైన్ హాస్పిటల్ సేవలు అభినందనీయం వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూరు ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** శ్రీ మోక్ష ఎండోక్రైనా హాస్పిటల్స్ అభినందనీయమని గ్రామ ప్రజలందరూ కూడా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అన్నారు.నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో శ్రీ మోక్ష ఎండోక్రైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో షుగర్, థైరాయిడ్ మరియు హార్మోన్ల సమస్యలపై ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి తనకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నీటి సమస్యను కూడా సంబంధిత అధికారులతో చర్చించి త్వర లోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు"ఆరోగ్యమే మహాభా గ్యం" అని పేర్కొంటూ, గ్రామస్థులు . ఎవరైనా నిరుపేదలు వైద్య చికిత్సకు ఇబ్బంది పడితే తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు



**ఊర్కొండ (జనంసాక్షి):** మండలంలోని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన అనిమిగారి జయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 చొప్పున 10,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగొండ సుధాకర్ రెడ్డి , గోపాల్ రెడ్డి , డిప్యూటీ సర్పంచ్ శ్యామ్ సుందర్ గౌడ్,,కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ శేఖర చారి ,, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హైమద్ , శ్రీనివాస్ రెడ్డి , రవీందర్ రెడ్డి , జంగయ్య గౌడ్ , అజహర్ , ఆంజనేయులు , రాజు , చెన్నయ్య , రఘునందం , జీవన్ , ఆశీర్వాదం , చంద్రయ్య ఉన్నారు.

## సర్పంచుల శిక్షణా తరగతులు

### శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సర్పంచ్ ప్రసాద్



**వెల్దండ ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కల్వకుర్తి డివిజన్లోని 116 గ్రామాల సర్పంచులకు సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని కల్వకుర్తి, వెల్దండ, ఊర్కొండ, వంగూర్ చారకొండ మండలాల సర్పంచులు హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతుల్లో భాగంగా బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా అభివృద్ధి విషయంలో రాజీ పడేదే లేదని, ముఖ్యంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, రహదారులు విద్య వైద్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత నివ్వాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు , డిపిఓలు, ఎంపీడీవోలు, వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సాయం

**వెల్దండ (జనంసాక్షి) :** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామపంచాయతీలో పగడాల చెన్నయ్య అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై శుక్రవారం రాత్రి మరణించారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ. 3 వేలు ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా సహాయం అందజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు గండికోట రాజు తన వ్యక్తిగతంగా రూ. 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తిరుపతిరెడ్డి, వేమారెడ్డి, కడారి యాదయ్య, భాస్కర్, నరసింహ, లింగమయ్య, వెంకటేష్, జంగయ్య, పాల్గొన్నారు.



## దాత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### వార్షికోత్సవ పాల్గొన్న కౌన్సిలర్ పులిమామిడి మమత



**సదాశివపేట ఫిబ్రవరి 21(జనంసాక్షి):** పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు ఆలయ ప్రాంగణంలో నెలకొల్పబడిన శ్రీ గురుదత్తాత్రేయ స్వామి షష్ఠమ వార్షికోత్సవా వేడుకల్లో 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథులుగా పాల్గొని దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పులి మామిడి మమత ను శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం బల్లెం భారతమ్మ లక్ష్మయ్య గారి నేతృత్వంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉదయం 6.00 గంటలకు స్వామి వారికి మేల్కొలుపు, అభిషేకము, ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. తదుపరి గీతామందిర్ బృందం వారిచే భగవద్గీత పారాయణము, భజన కార్యక్రమము నిర్వహించారు. తదుపరి ఆలయకమిటి వారి ఆధ్వర్యంలో భక్తులందరికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భగవద్గీత బృందం సభ్యులు శిరీష, శీలవతి, శమంత, స్రవంతి, కవిత, శశికళ, మాధవి, జగదీశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు చిదానందం, గాజుల కృష్ణ, లక్ష్మయ్య, విజయ్ కుమార్, బల్లెం, సతీష్ ఈశ్వరయ్య, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రామన్న, అనిల్, అఖిల్, అంజి గౌడ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.






# వరకట్నానికి పాల్పడితే చట్టరీత్యా శిక్షా

## విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## న్యాయవాది స్వరూప రాణి, ఎంఈఓ తారాసింగ్

**నర్సాపూర్ (జనంసాక్షి) :** చట్టాలపై అవగాహన కల్పించాలని న్యాయవాది స్వరూప రాణి, నర్సాపూర్ ఎంఈఓ తారా సింగ్ అన్నారు శనివారం నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి హేమలత ఆదేశాల మేరకు నర్సాపూర్ మండలం రుస్తుంపేట్ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. రుస్తుంపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి కార్యక్రమానికి ఆహ్వానించగా ముఖ్య అతిథులుగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాది సి. హెచ్. స్వరూప రాణి లీగల్ సర్వీస్ లుక్ అదాలత్ బెంచ్ మెంబర్ ఎస్.మధు శర్మ, మండల విద్యాధికారి ఎంఈఓ తారా సింగ్, నర్సాపూర్ తాలూకా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ కుమారి, నర్సాపూర్ మండల ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మెహతా బేగం, నర్సాపూర్ ఏఎస్ఐ శివకుమార్, మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది పి.సుధాకర్ హాజరై ఇరువురు ఈ సందర్భంగా మాట్లాడుతూ వరకట్నాని నిషేధించుటకు, వరకట్న నిషేధ చట్టంపై, బాల్య వివాహాల నిర్మూలన చట్టంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థిని విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండి మీ గ్రామాలలో కానీ మీ ఇంటి పక్క ఇండ్లలో కానీ వరకట్నా వ్యవస్థను నిర్మూలించే దిశగా విద్యార్థులు అవగాహన కల్పిస్తూ పూర్తిస్థాయిలో నియంత్రించాలని తెలియజేశారు, అదేవిధంగా చిన్నపిల్లలకు బాల్య వివాహాలు చేయవద్దని, బాల్యవివాహాలకు పాల్పడితే చట్టరీత్యా ఇరు కుటుంబాలను చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు అన్నారు, విద్యార్థిని విద్యార్థులకు గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ చట్టాల పైన న్యాయ విజ్ఞానాన్ని కల్పించడం కోసం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు లీగల్ సర్వీస్ సిబ్బంది టి.ఆంజనేయులు, టి.అరుణ,వై.శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మతుల్ ఫాతిర్ ఫర్హీన్ తన పిహెచ్‌డి పూర్తి

**మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 21(జనం సాక్షి) :** జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయం నుండి అమ్తుల్ ఫాతిర్ ఫర్హీన్ తన పిహెచ్.డి.ని విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె పిహెచ్.డి పరిశోధన "తెలంగాణలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఇంగ్లీష్ భాష నేర్చుకోవడంలో హైస్కూల్ స్థాయిలో నాన్-ఇంగ్లీషు మీడియం ముస్లిం మైనారిటీ విద్యార్థుల సమస్యలపై ఒక అధ్యయనం" అనే శీర్షికతో ఉంది. ఈ పరిశోధన సమ్మిళిత భాషా విద్య పట్ల ఆమె నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఫర్హీన్ తార్నాకలోని సెయింట్ ఆన్స్ హై స్కూల్‌లో ఎస్ఎస్సి ఇంటర్మీడియట్, సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయంలో డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి విద్యలో మాస్టర్స్ పూర్తి చేసింది. ఆమె ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి దూరవిద్య నుండి మనస్తత్వశాస్త్రం మరియు ఆంగ్లంలో ఎం ఏ డిగ్రీని కూడా పొందారు. ఇంగ్లీష్, విద్య రెండింటిలోనూ సెట్ అర్హత సాధించింది. మార్గదర్శకత్వం చేసిన తన పరిశోధన పర్యవేక్షకురాలు ప్రొఫెసర్ జి. మనోజకు, నిరంతర ప్రోత్సాహాన్నీ ఇచ్చిన ప్రొఫెసర్ మాళవికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన తల్లిదండ్రులు, కుటుంబం, మార్గదర్శకులు మరియు ప్రయాణంలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్‌లో నిత్య నిరాశవాది శ్రీనివాస్ గౌడ్

## గతంలో కల్లు వ్యాపారం కోసం బిఆర్ఎస్‌తో చీకటి ఒప్పందాలు

## అగ్రవర్ణాలకు అమ్ముడుపోయిన వ్యక్తులు నాపై మాట్లాడటం హాస్యాస్పదం

## శ్రీనివాస్ గౌడ్‌పై చీర్ల విజయచందర్ ఘాటు దాడి



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్‌లో ఉంటూ సీనియర్ నాయకుడిని అంటూ చెప్పుకునే శ్రీనివాస్ గౌడ్ గుంట నక్కలా వ్యవహరిస్తున్నారని, అధినాయకుల మెప్పు కోసం తనపై అవాకులు చవాకులు చేస్తే రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని చీర్ల విజయచందర్ ఘాటుగా హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బి. కృష్ణ, వైస్ చైర్మన్ మధు గౌడ్, కదిరే రాములు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇకపై ఇలాంటి ఆరోపణలను సహించబోమని స్పష్టం చేశారు. 2014లో వనపర్తిలో కాంగ్రెస్--బీజేపీ మధ్య జరిగిన అపవిత్ర ఒప్పందాలను తాను వ్యతిరేకించానని, బీసీ అభ్యర్థి కీ మద్దతు తెలుపుతూ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కు మద్దతు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వ్యక్తిగత స్వలాభం కోసం రహస్య ఒప్పందాలు చేసుకున్న తీరు నచ్చకే తాను ఎదిరించానని, అందుకే అధిష్టానం తనను సస్పెండ్ చేయలేదని, పార్టీకీ చేసిన సేవలను గుర్తించి మరోసారి పార్టీ టికెట్ ఇచ్చి పార్టీ అధ్యక్ష పదవి కట్టబెటారనీ తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ కల్తీ కల్లు వ్యాపారం కోసం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్‌తో చీకటి ఒప్పందాలు చేసుకుని హైదరాబాద్‌లో ఆ పార్టీ ప్లెక్సీలు ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనకేనని విమర్శించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి గ్రాఫ్ తగ్గిందని విషం చిమ్మిన వారు, ఇప్పుడు నకిలీ ప్రేమ చూపుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని పదవులు ఉంటే అన్నీ తనకే కావాలనుకునే అవకాశవాది శ్రీనివాస్ గౌడ్ అని దుయ్యబట్టారు. అధికారం లేని సమయంలో నిబద్ధతతో నిరంతరం పార్టీకి పనిచేసిన సీనియర్ నాయకులు ఎటుపోవాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుడు బ్రహ్మంపై రౌడీయిజం ప్రదర్శించారని, అయిన బ్రహ్మం పార్టీ కోసం నోరు మెదపలేదని, ముందొకటి వెనకోటి మాట్లాడే శ్రీనివాస్ గౌడ్ నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీని నాశనం చేసి, స్వలాభం కోసం పార్టీని భ్రష్టుపట్టించిన బి.కృష్ణ ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి అదే ధోరణి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. 2014 చైర్మన్ ఎన్నికలో చైర్మన్ అభ్యర్థిగా ఉన్న నువ్వు లోకనాథ్ రెడ్డి కీ 1 కోటి రూపాయలకు అమ్ముడుపోయింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. నువ్వ నా గురించి మాట్లాడేదనీ నువ్వు బి కృష్ణ వి కాదనీ బ్రోకర్ కృష్ణవి అని, గతంలో బీజేపీ కార్యాలయం కోసం రూ.30 లక్షల విలువైన స్థలాన్ని కొనుగోలు చేసి రూ.80 లక్షలకు బీజేపీ పార్టీకి అమ్మిన బ్రోకర్ కృష్ణేనని ఆరోపించారు. ఇది గ్రహించిన బీజేపీ అధిష్టానం నిన్ను సస్పెండ్ చేసే ఆలోచనలో ఉన్నపుడు గతి లేక కాంగ్రెస్ పార్టీ లో చేరవనీ, నువ్వ నన్ను విమర్శించేదనీ అని ఘాటుగా బదులిచ్చారు. కల్తీ కల్లు తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్న మధు గౌడ్ కూడా తనపై మాట్లాడటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. అధికారం లేని సమయంలో కదిరే రాములు ఏనాడు కాంగ్రెస్ పార్టీ కోసం చురుకుగా పనిచేయలేదని, గతంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డిని వ్యతిరేకించిన వ్యక్తి ఇప్పుడు బీరాలు పలుకుతున్నాడని విమర్శించారు. మరోసారి తనపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేశానని, పదవులు లేదా డబ్బు కోసం ఎప్పుడూ పాకులాడలేదని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రవి సాగర్, కృష్ణబాబు, మతీన్, రాజు, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్వకుర్తిలో పలు వార్డుల్లో విద్యుత్ అంతరాయం

**కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గల పలు వార్డులలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కల్వకుర్తి ఏ ఈ సురేష్ నాయక్ తెలిపారు.ఉదయము ఎనిమిది గంటల నుండి 10 గంటల వరకు 33 /11 కెవి ఐపిడిఎస్ ఎస్ఎస్ నుండి సరఫరా అయ్యే కన్యకా పరమేశ్వరి ఫీడరు,తిలక్ నగర్ ఫీడరు, జెపి నగర్ ఫీడర్, రాంనగర్ తండా ఫీడర్లకు ఉప కేంద్రంలో మరమత్తుల కారణంగా విద్యుత్తు అంతరాయం ఉంటుంది అని కరెంట్ ఏఈ తెలిపారు.వినియోగదారులు సహకరించ వలసిందిగా ఏఈ విజ్ఞప్తి చేశారు. తిలక్ నగర్,విద్యానగర్,కళ్యాణ్ నగరు, బొక్కల కుంట,ఎల్లికల్ రోడ్డు,గాంధీ నగర్,జెపి నగర్, రాంనగర్ తండ,భగత్ సింగ్ తండా,తిమ్మరాజు పల్లి ప్రాంతాలకు విద్యుత్తు అంతరాయం ఉంటుంది విద్యుత్ శాఖ ఏఈ శ్రీను నాయక్ తెలిపారు.



# బాలసదనం, వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన జడ్జి

**నారాయణపేట ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**

నారాయణపేట జిల్లా కేంద్రం లోని బాలసదనం, వృద్ధాశ్ర మం లను శనివారం అడిష నల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ తనిఖీ చేశారు.తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, నారా యణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలోని బాల సదనం మరియు వృద్ధాశ్రమం లను నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్దులను ఆశ్రమ నిర్వాహకులు మంచిగా చూసుకోవాలని వారికి మౌలిక సౌకర్యాలు, ఆరోగ్య పరీక్షలు సక్రమంగా చేయించాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. రోజువారీ ఆహార దిన పట్టికను పరిశీలించి, వాటి ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ శుభ్రంగా ఉంచాలన్నారు.తదనంతరము పిల్లలకు మరియు వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. వృద్దుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.



# సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగిద్దాం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని అయ్యప్ప కొండ, పద్మావతి కాలనీలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లియెన్నం శ్రీనివాస్ రెడ్డిలి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ గిరిజన, బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. సమాజంలో నైతిక విలువలు, సేవాభావం, ఐక్యత, సామరస్యం, ధర్మబద్ధత వంటి సద్గుణాలను పెంపొందించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత సేవాలాల్ మహారాజ్ జీవితం నుండి స్ఫూర్తి పొంది సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యంగా బలహీన వర్గాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక సమానత్వం వంటి అంశాలు సేవాలాల్ మహారాజ్ ఆశయాల్లో కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ జి. మమత మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ప్రచారం చేసిన "ఏక్ జాత్ -- ఏక్ వాత్ -- ఏక్ సాత్" సిద్ధాంతాన్ని స్మరించుకున్నారు. ఈ సిద్ధాంతంతోనే బంజారా సమాజం ఐక్యంగా, ఒకే వేషధారణతో, ఒకే భాషతో ముందుకు సాగుతోందన్నారు. అదే స్ఫూర్తితో తాను మేయర్‌గా అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. సేవాలాల్ ఆలయ అభివృద్ధితో పాటు రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పారిశుధ్య వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పూర్తి మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సేవలాల్ జీవిత చరిత్ర పై ఒక కరపత్రాన్ని మేయర్ ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఇది చారిత్రాత్మక రోజని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ జయంతిని జరుపుకోవడం సంతోషకరమన్నారు. బ్రిటిష్ పాలన కాలంలో సేవాలాల్ బంజారాల సమాజ నిర్మాణం కొరకు పోరాటం చేయడంతో పాటు ప్రతి గిరిజన తండాను సందర్శించి బంజారా సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సంస్కరణల కోసం కృషి చేశారని తెలిపారు. మద్యపానం, జంతు బలి వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించి గిరిజన జాతుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.



రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గిరిజన భాషలో మాట్లాడుతూ సంత్ సేవాలాల్ 1739లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తి మండలంలో జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక చింతన కలిగిన సేవాలాల్ దేవి మేరమ్మ భక్తుడిగా తపస్సు చేసి బంజారా సమాజలో సంస్కరణలు తేవడానికి తన జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. మద్యపానం, జంతు బలి వంటి దురాచారాలను వ్యతిరేకించి సమాజంలో చైతన్యం కలిగించారని చెప్పారు. యువత మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లలను పాఠశాలలకు పంపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, వారి భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో సేవాలాల్ ఆలయం, గిరిజన భవన్ కోసం భూమి కేటాయించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ నిధులు సమకూర్చుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ముగింపు సందర్భంలో పాఠశాల విద్యార్థినులు బంజారా వేషధారణతో నృత్యం చేస్తూ అందరిని అలరించారు. గిరిజన సేవాసంఘం వ్యవస్థాపకుడు ఆర్. శేఖర్ నాయక్ మాట్లాడుతూ అయ్యప్పకొండపై సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ. 3 కోట్ల మంజూరుకు అంగీకరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రాంగణానికి రూ. 25 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గిరిజన భవన్ మరియు ఆలయ ప్రాంతంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్ ఉపేందర్ రెడ్డి, డీటీడీఓ జనార్ధన్, మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరామ్ నాయక్, జిల్లా గిరిజన సంఘం జేఏసీ చైర్మన్ అంతిరామ్ నాయక్, జిల్లా గిరిజన సేవాసంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్లు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

## పల్లె దవఖానకు నిర్మాణానికి భూమిపూజచేసిన సర్పంచ్



**మల్దకల్ ఫిబ్రవరి 21(జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో శనివారంఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో మండల మహిళా సమాఖ్య భవనానికి,పల్లె దవఖానకు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణా రెడ్డి,మాజీ ఎంపిటీసి గోపాల్ రెడ్డి కలిసి గ్రామంలో భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డబ్బా రంగన్న, పంచాయతీ రాజు ఏఈ బషీర్,వార్డు సభ్యులు మేస్త్రి నాగన్న,ప్రసాద్,వెంకట్ రాజా,సుధాకర్, పెద్దవెంకటన్న, వెంకట్ రాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలల హక్కులను కాపాడుకుందాం

### జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల

**తెలకపల్లి, ఫిబ్రవరి 21, (జనం సాక్షి):** ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని బాల్య వివాహాలను, బాల కార్మిక విధానాన్ని నిర్మూలిద్దామని నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరారం గ్రామంలో మహిళలకు, ప్రజలకు "బాలల హక్కుల పరిరక్షణ,బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై" ఉపాధి కూలీలకు గ్రామ ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.




ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో 1098 నిర్వాహకురాలు ప్రమీల తో పాటు ఉప సర్పంచ్ మల్లయ్య, డిసిపియు లలిత, వార్డు సభ్యులు కురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి కేశవులు, రాజారెడ్డి రాములు సైదులు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ యోధులను సన్మానించిన అంకురా హాస్పిటల్

**హైదరాబాద్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళలు మరియు పిల్లల కోసం హైదరాబాద్‌లోని అంకురా హాస్పిటల్ యువ క్యాన్సర్ బాధితుల కోసం ప్రత్యేక వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో క్యాన్సర్‌తో పోరాడి కోలుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులు మరియు వైద్యులు పాల్గొని, చిరునవ్వులు, ప్రోత్సాహం మరియు ఆశతో నిండిన క్షణాలను పంచుకున్నారు.యువ క్యాన్సర్ యోధుల ధైర్యాన్ని గౌరవించడంతో పాటు, సకాలంలో చికిత్స మరియు భావోద్వేగ మద్దతుతో కోలుకోవడం సాధ్యమని కుటుంబాలకు గుర్తు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆసుపత్రి ఆంకాలజీ మరియు హెమటాలజీ విభాగం తెలిపింది.ప్రపంచ ఆరోగ్య అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది పిల్లలు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అయితే ముందస్తు గుర్తింపు మరియు ఆధునిక వైద్య చికిత్సలతో బాల్య క్యాన్సర్ మనుగడ రేట్లు గణనీయంగా మెరుగుపడ్డాయని వైద్యులు తెలిపారు.